

# మలుపులో పిలుపు

## రామలక్ష్మి

సంధ్యగాలి ప్రసాదించే సౌఖ్యానికి చల్లగా తలలూపుతున్నాయి అక్కడక్కడ అరుదుగా అగుపించే చెట్లు. మనుషులు కూడా మహోత్సాహాన్ని నింపుకుంటూ సంచారాలు సాగిస్తున్నారు. నల్లని తారు రోడ్డుమీద అంతకంటే నల్లని కార్లు బుర్రుమంటూ జారిపోతున్నాయి.

"ఏమిటో ఈ కొంప మునిగిపోయే తొందరలు —ఎంతైనా ఇది పట్నపు తీరు —" చేతికర్ర తీసి మోచేతి మీద ఆన్చుకొని కుడిచేత నశ్యం డబ్బి తెరిచి ఒక చిటికెడు ముక్కులోకి పట్టించి తుమ్మేరు మాధవాచార్యులు గారు. "జలుబు చేసింది" గొణుక్కున్నారు చుట్టూ ఒకమారు పరికించి.

ఎవరినన్నా తెలుసుకోవాలంటే వాళ్లతో పరిచయం ముఖ్యంగా అవసరం. మాధవాచార్యులు గారు సంగీత ప్రవీణులు.

అవి సంగీత కళాశాలలు, రేడియో స్టేషన్లు దేశంలో అక్కడక్కడే గాని అన్నిచోట్లా లేని రోజులు. మాధవాచార్యులు గారికి లెక్కలేనంత మంది శిష్యులు ఉండేవారు ఆ రోజుల్లో. ఈ రోజుల్లో వారందరూ తలో మూలకు చెల్లాచెదరై పోయినారు. ఆ శిష్యపరమాణువుల్లో కొందరిప్పుడు సంగీత కళాశాలల్లో బోధకులు అయ్యారు. కొందరు ఆకాశవాణి నిలయ విద్వాంసులు అయ్యారు. మరికొందరు వేరే వృత్తుల్లో, పదవుల్లో జీవిస్తున్నా సంగీతం మహావరప్రసాదంగా వచ్చిందని భావించి గృహాంతర్భాగాల్లో విడవకుండా పూజించి గౌరవిస్తున్నారు. ఇంకొందరు ఉన్నారు — వారెలాంటి వారు ? "ఈ నిత్యజీవన సమస్యాపూర్ణ కదన రంగంలో కదన కుతూహలం లాగ ఈ సంగీత సమరం కూడా ఎందుకు ?" అని వయొలిన్‌లు, వయోలాలు, వీణలు, వేణువులు అన్నీ కట్టకట్టి అటక మీది ఎలకలకు ఆహారంగానైనా వినియుక్తపరుస్తున్నారు. అయితే కంఠాన్ని కట్టగట్టి మూలపడెయ్యటం అసాధ్యం కనుక "కలిగియుంటే యుంటే కదా ....." అనో, "ఎంత నేర్చిన సఫలమేమి ..." అనో అదీగాకపోతే ఇంకేదో ముఖారిలోనో, కాంభోజిలోనో నిరంతరం కూనిరాగం తీస్తూనే ఉంటారు. మాధవాచార్యులు గారి శిష్యుల్లో మరొకరకం వాళ్ళు లేకపోలేదు. వారు రేడియో వింటారు — సంగీత కచ్చేరీలకు బాగానే వెళ్తారు. కాని వాళ్లకి వచ్చినంత మాత్రపు విద్యను వృద్ధి చేసుకోరు. ఏదో నైరాశ్యం— వ్యక్తపరచలేని ఏదో వేదన.....కోరినంత ప్రజ్ఞ లభించలేదనే నిరాశా తరంగాలు హృదయంలో.........

ఇవన్నీ మాధవాచార్యులకి తెలుసు....."ఎవరెట్లు పోయిన నాకేమి వచ్చు...." అనుకుంటారు తరచుగా.

"మరుటన్ వ్రాసిన వ్రాలు తప్పదు కదా మారేండ్లు చింతించినన్—" అదీ ఆయన స్వగతం.

కానీ ఆయన మొదటినుంచీ పల్లెటూరులోనే ఉండిపోయారు. ప్రపంచమెంత చైతన్యవంతమ్మై

కృతి పాడబోతున్నాడో వెంటనే తెలిసింది. కంపిస్తున్న ఆయన మనసు — సులలితమైన గాన శక్తికీ, సున్నిదుల రాగస్పర్శ మరింత సంచలించిపోయింది.

సాహిత్యాన్ని కూడా ఎవరో మెచ్చుకుంటున్నారు:

"ఇతను నాశిష్యుడు....." అది గర్వమో, ఆనందమో.... సిగ్గో, వేదనో తెలీదు. మాధవాచార్యులు గారి కళ్లు చెమ్మగిలేయి. గబుక్కున జేబులోని కళ్లద్దాలు తీసి పెట్టుకున్నారు. అవసరంలేకపోయినా.

"నేనెంత నీచుణ్ణి......?" ఆయన హృదయం మరీ పశ్చాత్తాపంతో పరితపిస్తోంది.

ఒకనాడు ఎనిమిదేళ్ల వయసున్న కుర్రవాణ్ణి వెంటబెట్టుకుని వచ్చి..... ఈ అబ్బాయికి మీరే సంగీతం నేర్పించాలి మాష్టారూ! అని తన కప్పగించి వెళ్ళిపోయాడు జగన్నాథశాస్త్రి.

జగన్నాథం వీణాలు తయారు చేస్తాడు. అందు చేతను వాదనం కూడా కొంతవచ్చు. అతనితో తన కున్న పరిచయాన్ని పురస్కరించుకుని ఆ అబ్బాయికి సంగీత విద్యను నేర్పించడం మొదలుపెట్టాడు తను. ఆ కుర్రవాడికైనా సంగీతమంటే సామాన్యమైన ఉత్సాహంకాదు. ఒక్క ఏడాదిలో మువ్వయ్ కృతుల దాకా నేర్చుకొనడమే కాక అనుభవజ్ఞులకు మించి సోయి పాడేవాడు. ఆ తర్వాత రెండు సంవత్సరాలకే తండ్రి లేని వాడయ్యాడు. పాపం— అయినా తనకు మరింత సన్నిహితుడై పోయాడు.......అటువంటి శిష్యుడు న్నందుకు గర్వించే వాడు తను. కాని అప్పటికి యువ రక్తం తనలో!— గర్వం, అహం ఉండేవి.

వాటిని చూసే శిష్యవర్గం జడుస్తుండేది. కాని శ్యామశాస్త్రికి తన దగ్గర చాలా చనువూ, పూర్తి ధైర్యం.

ఆ ధైర్యంతోనే ఒకనాడు శ్యామశాస్త్రిగారి కృతి ఒకటి చెప్పమని పట్టుపట్టి కూర్చున్నాడు. ఆ రాగం గురించి ఇంకా బోధించ లేదు తను. అప్పుడప్పుడే చెబ్దామని అనుకునే లోపల అతనే అడిగేశాడు. అదే తనను రెచ్చ గొట్టింది...... ఏదైనా నేర్చుకునే వాళ్లకి క్యూరియాసిటీ కలగడం .... సహజం... అయినా ఇంత ఇంక్విజిటివ్‌నెస్ ఏమిటీ అని.... అప్పట్లో ఆ ఆగ్రహం తనని ప్రలంభుణ్ణి చేసింది. ముంచెత్తి నాలుగూ బాగా దులిపేశాడు.

పదిహేనో ఏడు అతనికప్పుడు. ఎప్పుడూ అలా తిట్లు లేదు అతన్ని ..... నల్లగా ఉండే మొహం సిగ్గుతో అక్కుపిడతలా తయారయింది. అంతే! మర్నాడు ఆ ప్రియ శిష్యుడు మటు మాయ మయ్యాడు...... తనకి రెండు రోజులు అన్నం సహించలేదు. రెండు రాత్రులు సరిగ్గా నిద్రపట్ట లేదు. శ్యాము మళ్లీ రాలేదు. అలా మరుపులో పడి పోయింది ఆ సంఘటన.

అనాటి కీనాడు అనుకోకుండా కనిపించాడు— తనమీద ఏ మాత్రం కక్ష పెంచుకోని శిష్యుడు, తన కృతుల్ని ప్రచారం చెయ్యాలని కంకణం కట్టుకున్న ప్రియ శిష్యుడు. ఇప్పుడతనికి కనిపించే అర్హత తనకు లేదు. ఈ వివర్ణమైన మొహాన్ని చూసి అతనేమనుకుంటాడో? ఊహూం అతనేమీ అనుకోడు.. అటువంటివాడు కాడు— ఎల్లాంటి విద్వాంసులైనా తనలా అసూయా వాహినిలో ఒకానొకనాడు మునగక తప్పదు కాబోలు.... ప్చ్..... తల్లితండ్రులు బిడ్డను ద్వేషిస్తే? బిడ్డలు తల్లితండ్రుల్ని ద్వేషిస్తే? గురువు శిష్యుడి మీద అసూయపడితే?

**తమను ద్వేషించుకున్నట్లే, తమను ద్వేషించు కున్నట్లే, తమమీద తాము అసూయపడినట్లే!**

"ఇప్పుడు కాదు, [illegible] శ్యామ శాస్త్రివి...... [illegible] శిష్యుడితో........."

[illegible] ★


# పుష్పము మీ అదృష్టం చెప్పగలదు




మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ సరియైన భాగ్యము గురించి మీరు తెలుసుకొనగోరిన యెడల ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరు, మీరు వ్రాయు తేదీ, పేరువివరములతో, మీ సరియైన చిరునామాయును వెంటనే వ్రాసివేయండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినదేది లగాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యాపారములో మీకు జయము కలుగును, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మోకద్దమా, ఆరోగ్యవిషయము, పరదేశప్రయాణము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా వివరముగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్ట గ్రహములున్నైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై పంపబడును. మేము పంపిన జోస్యం మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. ఆంగ్లము ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.



# నాణ్యత మరియు పొదుపు
# కుటుంబం అంతటికి




CAPT G 2 TEL

# కాల్గేట్

బహుళ వినియోగ టాల్క్

అపురూపమైన పువ్వుల శాశ్వత సువాసనగలది!